# రెవెన్యూలో సమూల ప్రక్షాళన..!

● రెండేళ్లు దాటితే బదిలీ
● వీఆర్వోల నుంచి తహసిల్దార్ల వరకు
● అనుమతి కోసం సీసీఎల్ఏకు లేఖ రాసిన యంత్రాంగం

**వన్‌టౌన్, న్యూస్‌టుడే:** జిల్లా రెవెన్యూ శాఖలో సమూల ప్రక్షాళన చేయాలని యంత్రాంగం నిర్ణయించింది. ముందెన్నడూ లేని విధంగా ఈ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారుల వ్యవహార శైలిపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అనిశా దాడుల్లో పలువురు పట్టుబడుతున్నారు. ఆరుగురు తహసీల్దార్ల సహా పలువురు ఉప తహసిల్దార్లు, ఆర్ఐలు, వీఆర్వోలు, తదితర క్యాడర్లకు చెందిన వారు సస్పెండ్ అయ్యారు. సిట్ నివేదిక వెలుగుచూస్తే మరికొంతమందిపై వేటు పడే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మండల స్థాయి వరకు రెవెన్యూశాఖలో ప్రక్షాళన చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ సృజన నిర్ణయించారు. బదిలీలపై ఉన్న నిషేధం త్వరలో ఎత్తివేయనున్నారు. బదిలీల సమయంలో ఒక డివిజన్ నుంచి మరో డివిజన్‌కు, వీఆర్వో నుంచి తహసిల్దార్ వరకు బదిలీలకు అవకాశం కల్పించాలని, రెండేళ్లు సర్వీసు పూర్తి చేసిన ప్రతీ ఒక్కరిని బదిలీ చేసేలా అవకాశం కల్పించాలని కోరుతూ ఇటీవల జేసీ సృజన రాష్ట్ర భూ పరిపాలనా వ్యవహారాల ముఖ్య కమిషనర్ (సీసీఎల్ఏ)కు లేఖ రాశారు.

★ వీఆర్వోల వరకు చూస్తే 8ఏళ్లు పూర్తి చేసిన వారిని మాత్రమే బదిలీ చేయాలని, 8ఏళ్ల సర్వీసు పూర్తి కాకుండా బదిలీ చేసినా అదే మండల పరిధిలో ఉంచాలనే నిబంధనలు ఉన్నాయి. ఇటువంటి వాటికి మినహాయింపు ఇవ్వాలని, వీఆర్వోలను ఒక డివిజన్ నుంచి మరో డివిజన్‌కు బదిలీ చేయడానికి అవకాశం కల్పించాలని లేఖలో కోరినట్లు సమాచారం.

★ జిల్లాలోని రెవెన్యూ శాఖలో బదిలీలు అనగానే పెద్ద ఎత్తున సిఫార్సులు వస్తున్నాయి. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నత స్థాయిలో ఉన్న ప్రముఖులు తమ వారికి ఫలానా మండలం కేటాయించాలని ఒత్తిడి తెస్తున్నారు. దీంతో నగరానికి ఆనుకొని ఉన్న పది మండలాలకు సంబంధించిన తహసిల్దార్లు ఏళ్లు గడుస్తున్నా పక్కపక్క మండలాలకే బదిలీ చేయించుకుంటూ గడిపేస్తున్నారు. ఇక మీదట ఇలా కాకుండా 2ఏళ్లు సర్వీసు పూర్తి చేసిన ప్రతీ ఒక్కర్నీ కాస్త దూరంగా బదిలీ చేయాలని చూస్తున్నారు.

★ జిల్లాలో ప్రస్తుతం విశాఖ గ్రామీణం, గాజువాక, పాయకరావుపేట, మాడుగుల తదితర ఆరు మండలాలకు తహసిల్దార్లు లేరు. ఇక్కడ ఇన్‌ఛార్జుల పాలన సాగుతోంది. ఆయా మండలాలకు రెగ్యులర్ తహసీల్దార్లను నియమించాల్సి ఉంది. ప్రభుత్వ పరంగా బదిలీలకు అనుమతి లభించి, తాము రాసిన లేఖకు అంగీకారం తెలిపితే ఈ సారి ఎలాంటి ఒత్తిళ్లకు తావు లేకుండా బదిలీలు చేయాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

**ANDHRA UNIVERSITY**
**VISAKHAPATNAM**
**Advertisement**
Applications are invited for one post of Research Investigator on contract basis for a period of one year in the **Population Research Centre** (PRC), Andhra University, Visakhapatnam. Deatils of required qualifications, experience, etc., along with the Application form can be downloaded from the website : **www.andhrauniversity.edu.in**
Last date for submission of application **03.05.2018** by post.
Visakhapatnam, Dt: 17.04.2018 REGISTRAR

ఈనాడు పెళ్లిపందిరి.నెట్
శీఘ్రమేవ కల్యాణప్రాప్తిరస్తు
www.eenadupellipandiri.net
ఏప్రిల్ 22న విజయనగరంలో
వెలమ వధూవరుల వివాహ పరిచయ వేదిక
పరిచయ వేదికలో నమోదు చేసుకోవడానికి
ఆఖరు తేది : 19-04-2018 (గురువారం)
రిజిష్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు
వివరాలకు :Ph: 9177506554, 8008550133

# రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు

**వన్‌టౌన్, న్యూస్‌టుడే:** సురక్షిత రహదారి ప్రయాణానికి పటిష్ఠ చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ సృజన సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సృజన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గాలన్నారు. ప్రమాదాల నివారణకు జీవీఎంసీ, పోలీసు, రహదారులు, భవనాలు, పంచాయతీ రాజ్ శాఖలు చేపడుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లింకర్లు, సిగ్నల్స్, వేగనిరోధకాలు, విభాగినులను జిల్లాలోని ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 108 వాహన సేవలు తక్షణం అందేలా చూడాలని, ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలికి వెళ్లాలన్నారు. 108 వాహనాలను జీపీఎస్ పరిధిలోకి తేవాలన్నారు. రహదారి భద్రతా కమిటీ కన్వీనరు, డీటీసీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 30 వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది మార్చితో పోల్చితే ఈ ఏడాది మార్చిలో ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గిందన్నారు. ద్విచక్రవాహన ప్రమాదాల నివారణకు పోలీసు శాఖతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాజ్‌కుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

**నెలాఖరులోగా రుణాలు ఇవ్వకుంటే చర్యలు:** ఈ నెలాఖరులోగా రుణాలు మంజూరు చేయకుంటే ఆ బ్యాంకులపై చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి కలెక్టర్ సృజన తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమలుకు వీలుగా రాయితీ రుణాలను నెలాఖరులోగా మంజూరు చేయాలన్నారు. బ్యాంకుల వారీ రుణాల మంజూరు ప్రగతిని ఆమె సమీక్షించారు. సమీక్షలో ఎల్‌డీఎం జెఎల్ఎన్ మూర్తి, ఈడీలు మహాలక్ష్మి, గీతాదేవి, యూసీడీ పీడీ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఇన్‌ఛార్జి కలెక్టర్ సృజన

# నేడు జ్యూయల్‌వన్ షోరూం ప్రారంభం

**కార్పొరేషన్:** ఈ నెల 18న ఆశీలుమెట్టలో జ్యూయల్ వన్ జ్యూయలరీ షోరూంను ప్రారంభించనున్నట్లు సంస్థ ఏజీఎం సేల్స్ అండ్ ఆపరేషన్స్ ముత్తు కుమార్ పేర్కొన్నారు. ద్వారకానగర్‌లోని వి హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉన్నత ప్రమాణాలతో ఆకర్షణీయమైన డిజైన్లతో ఆంధ్ర రాష్ట్రంలో మొదటి షోరూంను ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. పాండిచ్చేరి, తమిళనాడులో తమకు 14 శాఖలున్నాయని, దక్షిణ భారతదేశంలో వ్యాపారాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. బంగారు కడ్డీలను బ్యాంకుల నుంచి కొనుగోలు చేసి, నాణ్యత పరీక్షించి సరైన ప్రమాణంలో అల్లాయ్ మిశ్రమం చేయటం ద్వారా 24, 22 క్యారెట్లగా మారుస్తామన్నారు. విలేకరుల సమావేశంలో సీనియర్ మేనేజర్ (డైమండ్స్) సంజేష్, బిజినెస్ అసోసియేట్స్ సుబ్రహ్మణ్యం రాజా, షోరూం మేనేజర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

**కెనరా బ్యాంకు**
సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 యొక్క 2002) ప్రకారము **కెనరా బ్యాంక్**, అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ ఐ.కొండల రావు, ప్రొప్రయిటర్: మెస్సర్స్ కెఆర్ కన్‌స్ట్రక్షన్స్** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.18,81,279.33 పై.** (అక్షరాల పద్దెనిమిది లక్షల ఎనభై ఒక వేల రెండు వందల డబ్బై తొమ్మిది రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే)లను నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.05-02-2018న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత మొత్తం బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8&9 ప్రకారము **తేది.12-04-2018**న దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.18,81,279.33 పై.** + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **కెనరా బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం, పరవాడ మండలం, కలపాక గ్రామం, సర్వే నెం.164/18లోని 266.20 చ॥గ॥ల స్థలం అందు డి.నెం.2-37-660తో గల ఆర్‌సిసి స్లాబ్ భవనం. **హద్దులు: ఉత్తరం:** జి.అప్పారావు గారి ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, **దక్షిణం:** ఐ.రాము గారి భూమి, **తూర్పు:** 40 అ॥ల రోడ్డు, **పడమర:** ఎ.వరహాలమ్మ గారి భూమి.

**తేది : 12-04-2018** అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం కెనరా బ్యాంకు

# యువకుడిపై కత్తితో దాడి

**తాటిచెట్లపాలెం:** మందలించినందుకు ఓ యువకుడిపై అన్నదమ్ములిద్దరు చాకుతో పొడిచారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం జయప్రకాశ్‌నగర్ ప్రాంతానికి చెందిన పవన్‌కుమార్ సోమవారం రాత్రి పనిమీద తిక్కవానిపాలెం వెళ్లాడు. అక్కడ తన మిత్రుడొకడు మరో ముగ్గురు యువకులతో కలిసి మత్తు పదార్థాలు తాగుతున్నాడు. ఇది పవన్‌కుమార్ చూసి మిత్రుడిని మందలించాడు. దీంతో ఆ ముగ్గురిలో కుక్కల కుమార్ అనే యువకుడు ఆగ్రహించి తన వద్దనున్న చాకుతో పవన్‌కుమార్ కడుపులో పొడిచి గాయపరిచాడు. అతడి సోదరుడు కూడా దాడిచేసి పరారయ్యాడు. ఆ తర్వాత స్థానికులు పవన్‌కుమార్‌ను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. ఈ మేరకు బాధితుడు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

